




కార్యదర్శులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 41/1 మూలాపేట సచివాలయాన్ని కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న కమిషనర్

దళితులంటే అంత అలుసా..!

- వైసిపి నేతలు, పోలీసుల ఆరాచకాలపై ఆగ్రహం
- 8న సదస్సు నిర్వహిస్తాం
- మంత్రి కాకాణితో మధు భేటి



ఉలవపాళ్లలో దళితులతో మాట్లాడుతున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

"దళితులంటే అంత అలుసా, ఎవరూ లేరని, మాట్లాడరని ఇష్టం వచ్చినట్లు చేస్తారా ? మీ ఆటలు సాగనివ్వం " అంటూ సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి. మధు వైసిపి నేతలు, పోలీసులను హెచ్చరించారు. గత కొంత కాలంగా ఈ మండ లంలో దళితుల పై వరుస దాడులు జరుగుతున్నాయి. రక్షించాల్సిన పోలీసులు అధికారపార్టీ నేతలతో కుమ్మక్కై దళితులను హింసలకు గురిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన సిపిఎం , కెవిపిఎస్ నాయకులతో కలిసి గురు, శుక్రవారాల్లో ఈ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. గురువారం ఉదయం 8ను ంచి రాత్రి 8 గంటల వరకు మండలంలోని ఎనిమిది దళిత గ్రామాల్లో దళితులను కలిశారు. బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటనలు గురించి తెలుసుకున్నారు. దగదర్తి మండలం తెలుత ఉప్పల పాడులో తలారి రవిని కలిశారు. కౌలు భూమి విషయంలో ఎస్‌ఐ తనను ఎలా వేధించారో ఆయనకు వివరించారు. జరిగిన సంఘటన తెలుసుకొని చలించి పోయారు. ఉలవపాళ్ల, దళిత వాడలో వైసిపి నేత మహేష్ నాయుడు చేతిలో గాయపడ్డ గోచిపాతల తేజను కలిశారు. ఆ రోజు ఏం జరిగింది. ఎంత దౌర్జన్యంగా దాడిచేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత పోలీసులు వ్యవహరించిన తీరును ఆయనకు వివరించారు. మండ లంలో గ్రావెల్ మాఫియా ఆగడాలు అడిగి తెలుసుకున్నారు. చెన్నూరు గ్రామానికి వెళ్లి సోము మల్లికార్జు నను పరామర్శించారు. జక్కా్ల్లో ఉండగా ఎస్‌ఐ దాడిచేసిన విధం, సెల్‌ఫోన్ తీసుకోవడం వంటి విష యా లను వివరించారు. గ్రామంలో దామవరం ఎస్సీ కాలనీ బాధితులను పరామర్శిం చారు. ఆనంతవరం, నారాయణ పురం, దామవరం సెంటర్లో, ఆ దక్ష లూరు, చవట పుత్తేడులో జరిగిన సభలో పాల్గొన్నారు. చెన్నూరు, తరి మెర్ల, దగదర్తి, ప్రాంతాల్లో పర్యటించారు. మైక్రో ఫైనాన్స్ బాధితులు ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మైక్రో ఫైనాన్స్ ద్వారా రూ.50 వేలు అప్పు తీసుకుంటే దాదాపు రూ.2 లక్షల వరకు వసూళ్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు. దగదర్తి ఎస్‌ఐ మండలంలో వైసిపి నేతలతో కలిసి దళితుల పట్ల ఆరాచకంగా వ్యవహరిస్తు న్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వైసిపి నేతలు, గ్రావెల్ మాఫియా, ఆగడాలు ఎక్కు వ య్యాయని, వీటిని అరిక ట్టాలని కోరారు. దళితులు దయనీయ పరిస్థితులు విని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు న్యాయం చేయాల్సిన అధికారులే నేతలు, అండగా ఉండాల్సిన పోలీసులు ఆరాచక శక్తులుగా వ్యవహరిస్తున్నారని, వీరి ఆటలు సాగనివ్వకూడదని హెచ్చరించారు. ఫిబ్రవరి 8వతేదీ మండలంలోని 32 గ్రామాలతో కలిసి దగదర్తిలో సదస్సు నిర్వహిస్తామని, కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సిపిఎం దళితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర. మాల్యాద్రి, సిపిఎం నాయకులు ఉన్నారు. సిపిఎం నాయకులు దళితులకు అండగా నిలవడంతో పెద్ద ఎత్తున యువకులు స్వచ్ఛందంగా ఉదయం నుంచి రాత్రి వరకు ఆయన వెంట ఉన్నారు. సిపిఎం నేతలు గ్రామాల్లో విస్తృతంగా తిరగడంతో దళిత ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధు పర్యటనతో దళితుల్లో మనోధైర్యం నింపారు.

అరాచకవాదులపై చర్యలు తీసుకోండి

దగదర్తి మండలంలో దళితులపై జరుగుతోన్న దాడులకు తెగబడుతోన్న వైసిపినేతలు, వారికి వంత పాడుతోన్న ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మధు కోరారు. శుక్రవారం ఉదయం నెల్లూరులోని జెడ్‌పి మీటింగ్ హాల్లో సమా వేశంలోని మంత్రి సిపిఎం ప్రతినిధి బృందం ప్రత్యేకంగా భేటి అయింది.కొద్ది రోజులుగా వైసిపి నేతలు, గ్రావెల్ మాఫియా దగదర్తి మండలంలో చెలరేగిపోతున్నారని, స్థానిక ఎస్ఐ దళితులకు అండగా ఉండాల్సింది పోయి అధికారపార్టీ నేతతో కలిసి వేధిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అన్ని విషయాలపై విచారణ జరుపుతానని, ఎస్ఐతో మాట్లాడి ఎస్ఐపై చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా మధుకు హామీ ఇచ్చారు. ఆయన వెంట సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, విద్యాచరణ్ పాల్గొన్నారు.


మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మాట్లాడుతున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు


నినాదాలు చేస్తున్న దృశ్యం

హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి
సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-పొదలకూరు

మధ్యాహ్న భోజన కార్మికురాలని అక్రమంగా తొలగించి, స్థానిక అధికార పార్టీ నాయకుల సహకారంతో పాఠశాల విధులకు తరచూ గైర్హాజరవుతున్న ప్రధానోపాధ్యాయులు ఎం. బాలసుబ్రమణ్యం వెంటనే తొలగించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం అన్నారు. శుక్రవారం స్థానిక ఎంఆర్సీ భవనం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెహానా బేగం మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తున్న కల్లూకూరు విజయమ్మను, అధికార పార్టీ రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో అక్కడ పనిచేస్తున్న హెచ్‌ఎం తొలగించారన్నారు. ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. సమయపాలన లేకుండా పాఠశాల విధులకు గైర్హాజరవుతున్న బాలసుబ్రమణ్యంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ హెచ్‌ఎం ప్రభుత్వం తప్పనిసరి చేసిన ముఖ హాజరును నెట్ ప్రాబ్లం సాకుగా చూపించి, తప్పించుకుంటున్నారని ఆరోపించారు. భోజనం, టాయిలెట్ ఫోటోలు తీయడానికి ప్రైవేట్ వ్యక్తులు పెట్టుకొని అప్లోడ్ చేస్తున్నారన్నారు. పాఠశాలకు సక్రమంగా హాజరుకాకుండా ఉన్నప్పటికీ హెచ్‌ఎం పై చర్యలు తీసుకోవాలన్నారు.కలవకూరు విజయమ్మ వద్ద భోజనం చేసే అమ్మఒడి రాదని, సంక్షేమ పథకాలు అందవని స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కై ఆమెను అకారణంగా తొలగించారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాజకీయ నాయకులకు సహకరిస్తున్న హెచ్‌ఎం బాలసుబ్రమణ్యం పై చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో బాధితురాలు విజయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా..ఆంధ్రుల హక్కు

బస్సు యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా..విభజన హామీలు కల్పిస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని అధికారం లోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడాన్ని ప్రభుత్వాలు విస్మరించాయని, ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక హోదా.. విభజన హామీలను తక్షణమే అమలు చేయాలంటూ విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రత్యేక హోదా.. విభజన హామీలు సాధన కోసం విద్యార్థి , యువజన సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రకు డివైఎఫ్ఐ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏవైఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు ఘన స్వాగతం పలికాయి. ఈ నెల 25వ తేదీన హిందూపురంలో బయలు దేరిన ఈ బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం అయ్యప్పగుడి సెంటర్ నుంచి నగరంలోకి ప్రవేశించింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువజన సంఘాలు, కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదాయపాళెం, నిప్పో సెంటర్, కరెంట్ ఆఫీస్ సెంటర్, కొండాయపాళెం గేటు, బొల్లినేని సెంటర్, కెవిఆర్ పెట్రోల్ బంకు సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, మద్రాస్ బస్టాండ్ ప్రాంతాల నుంచి విఆర్‌సి సెంటర్‌కు చేరుకుంది. ఈ సెంటర్‌లో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పిడిఎఫ్ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా సాధన కోసం 8 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓ పథకం ప్రకారం నమ్మక ద్రోహం చేసిందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని.. విభజన చట్టంలోని హామీ లను అమలు చేస్తా మని.. విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తామని, వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.వాటిని తుంగలో తొక్కిందన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితి పరిశీలిస్తే ఏవరిమీదా నమ్మకం పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలనతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మధ్యతరగతి వర్గమైనా, చివరకు కాంట్రాక్టర్లతో సహా విసిగివేసారిపోయి ఉన్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రెండు విఫలమయ్యా య న్నారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు సాగర్, ఎస్‌వి యూనివర్సిటీ ప్రొఫెసర్ సదాశివ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రామన్న, యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జి.నాగేశ్వరరావు ,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

జగనన్న కాలనీలో ఇసుక చోరీ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జగనన్న గహ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న కాలనీలో ఇసుక చోరీ జరిగింది. ఈ ఘటనపై పోలీసులకు అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇస్కపాలెం పంచాయతీలోని జగనన్న కాలనీలో సుమారు లక్ష రూపాయలు విలువైన ఇసుకను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఈ ఘటనపై పోలీసులు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని విచారించి, ఇసుక చోరీలో అతని ప్రమేయం లేదని తెలిసి విడిచి పెట్టడం జరిగింది. ఇసుక అసలు దొంగలు ఎవరు అనే విషయంపై పోలీసులు నిఘా పెట్టినట్లు సమాచారం. ఇసుక దొంగతనం వెనుక ముగ్గురు వ్యక్తుల హస్తం ఉందన్న ప్రచారం స్థానికంగా జరుగుతుండడం గమనార్హం. అంతేకాక జగనన్న కాలనీలో జరిగిన ఇసుక చోరీ ఘటనపై వైసిపికి చెందిన ఓ ముఖ్య నాయకుడు పోలీసులను వాకబు చేసినట్టు తెలిసింది. ఇసుక చోరీ ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి, నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆ నాయకుడు పోలీసులకు సూచించినట్లు వినికిడి. ఇంతకూ ఇసుక చోరీకి పాల్పడిన దొంగలను పోలీసులు పట్టుకొంటారా ? లేదా ? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే మరి. ఏదేమైనా జగనన్న కాలనీలో జరిగిన ఇసుక చోరీ ఘటన స్థానికంగా హాట్ టాపిక్ అయింది.

విద్యుత్ ఉత్పత్తులకు డిమాండ్

ప్రజాశక్తి-కందుకూరు: సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని పివి సోలార్ సిస్టమ్స్ (హైదరాబాద్) జి.ఎం. పురుషోత్తమ్ వెల్లడించారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ విద్యార్థులకు సోలార్ ఉత్పత్తిపై జరిగిన వర్క్ షాప్ కాలేజీలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. పవన, సోలార్, (టైడల్) అలల సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందన్నారు. పర్యావరణహితం కావడం కూడా సానుకూలమన్నారు. బొగ్గు కొరత, కర్ర తదితరాల విద్యుత్ ఉత్పత్తి వ్యయ ప్రయాసలతో కూడుకున్నందున సంప్రదాయ వనరులపై దృష్టి పెరుగుతోం దన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఏ రంగంలోనైనా నైపుణ్యాలు (స్కిల్స్) ప్రధానమని విద్యార్థులు గుర్తించాలన్నారు.




ఉద్యోగాలిచ్చే దిశగా పయనించండి-రామయ్య

సోలార్ వర్క్ షాప్‌లో నాణ్యత పై పరిజ్ఞానాన్ని పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు లభిస్తుందన్నారు. అకడమిక్స్ ఇన్‌ఛార్జ్ ఎస్.ఎం.మీరావలి ఆధ్వర్యంలో వర్క్ షాప్ ఏర్పాటైంది.

జిఒ నెంబరు ఒకటిని రద్దు చేయాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జిఒ నెంబరు ఒకటి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ విమర్శించారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వలేటివారిపాలెంలో శుక్రవారం జీవో -1పై స్టడీసర్కిల్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారులపై, వీధుల్లో ప్రధానంగా సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వకుండా తీసుకొచ్చిన జీవో అన్నారు. సిఐటియు జిల్లా నాయకురాలు ఆర్ సరస్వతి మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదిన అంగన్‌వాడీల సమస్యలపై, ఫేస్‌యాప్‌ను రద్దు చేయాలని కోరుతూ నెల్లూరు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని, జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు అధ్యక్షత వహించారు. పి సంపూర్ణ, కె చెంచులక్ష్మి, విజయ, పద్మ, సుజాత, లక్ష్మమ్మ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

తక్కువ ధరకే ఎరువులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: లింగపాలెం పంచాయతీ పరిధిలోని చెత్తనుండి సంపద తయారీ కేంద్రంలో తడి చెత్త నుండి వానపాములు ఉపయోగించి వర్మికంపోస్టు తయారుచేసినట్లు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఘట్టమనేని రాంబాబు శుక్రవారం తెలిపారు. బహిరంగ మార్కెట్లో ఈ ఎరువు ధర రూ.11 ఉండగా, పంచాయతీ పరిధిలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు కేజీ రూ.6కే తాము అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కావలసిన రైతులు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: జిల్లాలోని వలేటివారిపాలెం, లింగసముద్రం, కొండాపురం మండలాలకు విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె రవికుమార్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించినందుకు గాను సేవా పురస్కారం ఉన్నతాధికారుల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మండల యుటిఎఫ్ శాఖ ఎంఇఒను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మన్నం మాధవరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, హనుమంతరావు తదితరులున్నారు. అదేవిధంగా ఎస్‌టియు నాయకులు కూడా సన్మానించారు.



హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు: సౌత్ జోన్ నాగార్జున విశ్వవిద్యాలయం హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక కోసం గుంటూరు విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఈ నెల23 నుంచి 25వతేదీ వరకు నిర్వహించిన క్రీడా ప్రాంగణ ఎంపికలో విశ్వవిద్యాలయం పరిధిలోని కందుకూరు శ్రీ.గాయత్రి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. జట్టుకు ఎంపిక కావడం పట్ల గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.రామకష్ణా రావు. శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. శ్రీ.గాయత్రీ కాలేజి విద్యాసంస్థల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ.గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సి.ఎచ్.రామకష్ణా రావు విశ్వవిద్యా లయం జట్టులో స్థానం సంపాదించిన ముగ్గురు విద్యార్థులను మెమెంటోతో సత్కరించారు. శ్రీ.గాయత్రీ విద్యాసంస్థల డైరెక్టర్ సి.ఎచ్.భరద్వాజ్, కాలేజి ప్రిన్సిపల్ పి.గీతాశ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో హ్యాండ్ బాల్ జట్టులో స్థానం పొందిన ముగ్గురు విద్యార్థులు, రెండవ బహుమతి కైవసం చేసున్న విద్యార్థులు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.



తైక్వాండో పోటీలలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు: అంతర్ జిల్లా తైక్వాండో పోటీలకు కందుకూరు ఆక్సఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆక్సఫర్డ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచి అనేక మెడల్స్ సాధించారు. వీరు ఈనెల 29, 30, 31న అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే అంతర్ జిల్లా తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడని శిక్షకులు అబ్దుల్ సలాం తెలియజేశారు. పాఠశాలకు చెందిన అక్షర, జి మోజెస్, జి జాషువా, జి వరుణ్, ఎస్.కె మిన్‌వాజ్, సిహెచ్ శ్రావ్య ,ఎం లక్ష్మణ్ ,పిఎ సాత్విక్, ఎస్ తేజస్విని తదితరులు మెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు. విజయం సాధించిన విద్యార్థులను ఉద్దేశించి ఆక్సఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు,. పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ నిరంతర సాధన వల్ల విజయం మన సొంతం అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,కళాశాల డైరెక్టర్ బి.నరేంద్ర, ప్రిన్సిపల్ రామారావు, మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దేవాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు:

పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపుమేరకు స్పందిస్తూనే ఉన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం గుమ్మళ్ల మాల్యాద్రి భార్య వెంకటలక్ష్మి రూ.25,116లు కనమర్లపూడి రవిశంకర్ భార్య వెంకట శిరీష లక్ష్మి రూ.25,116లు గ్రామ్ బంగారంకీ పబ్బిశెట్టి వరద రాజా భార్య కమల రూ.5,721లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, వై వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు లకు అందజేశారు..

తైక్వాండ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరులో ఇటీవల ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సమ్రీన్ సుల్తానా, అబ్దుల్ మోయిజ్ బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29, 30, 31 తేదీలలో అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఎపి కోశాధి కారి జిల్లా సెక్రటరీ ఎస్ కె అబ్దుల్ సలాం తెలిపారు. జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను నారాయణ పాఠ శాల ఎజిఎం పెద్దిరెడ్డి, ఆర్ఐ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ ఎస్‌కె సుభాని, డీన్ గోపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.


హాజరైన విద్యార్థులు

కళ్యాణ మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక వాసవి నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప శంకుస్థాపనలో శాసనసభ్యులకు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొ న్నారు. శాసన సభ్యులు శంకుస్థాపన పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వాసవి నగర్‌లో కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమ మన్నారు. వాసవి నగర్ అభివృద్ధికి సంబంధించి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. మహీధర్ రెడ్డికి వాసవి నగర్ తరపున వాసవి నగర్ ప్రెసిడెంట్ ఇడుపులపాటి రంగారావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సీతా రామయ్య, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి, మురారి శెట్టి శ్రీకాంత్, పబ్బిశెట్టి శివ, అప్పల మధు, సంపత్, నూకల సుబ్బారావు, కందగడ్ల వెంకటేశ్వర్లు ,వాసవి నగర్ ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.


ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

వచ్చే ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించబోవు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై కక్షదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఎస్‌పి సిహెచ్ విజయరావు సూచించారు. శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడారు.

'ఆరోగ్య శ్రీ' అందేలా కృషి చేయాలి

..పెండింగ్ బిల్లులు చెల్లించాలి
..జెపి సమావేశంలో వాడీవేడి చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ పథకం ప్రవేటు ఆసుపత్రుల్లో సరిగా అమలు జరగడం లేదని సభ్యులు అన్నారు. శుక్రవారం జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన జెడ్‌పి సమావేశంలో పలు సమస్యలపై సభ్యులు సమావేశంలో ప్రశ్నించారు. అధికారపార్టీ జెడ్‌పిటిసి, ఎంపిపిలు సమావేశంలో మాట్లాడుతూ వైఎస్‌రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం తొలుత సక్రమంగా అమలు జరిగినా ఇటీవల కాలంలో ప్రవేటు ఆసుపత్రుల్లో తొలగించారని,ఉన్న ఆసుపత్రుల్లో సరిగా చూడడం లేదని సభ్యులు సభలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చెబుతున్నా బిల్లు పెండింగ్ ఉండడం వల్ల పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ముందుగా ఇటీవల మరణించిన వెంకటగిరి జెడ్‌పిటిసి సభ్యులు కోలా వెంకటేశ్వర్లుకు సంతాపం ప్రకటించారు. అనంతరం జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి, జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యేలా ముద్రించిన విజయ దీపికలను అందజేయనున్నట్లు చెప్పారు. అనంతరం శాఖల వారీగా సమీక్షించారు. ముందుగా వైద్యారోగ్యశాఖ, విద్యా శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, డ్వామా, వ్యవసాయ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు సభకు వివరించారు. సభలో ప్రధానంగా ఆరోగ్యశ్రీ సేవలు, నాడునేడు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం విజయ దీపిక పుస్తకాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో మంత్రి, జెడ్‌పి చైర్ పర్సన్ ఆవిష్కరించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జెడ్‌పిటిసి సభ్యులు సూచించిన ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని, అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రధానంగా నెల్లూరు పెన్నా, మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీలను ముఖ్య మంత్రి జాతికి అంకితం చేయడంతో రైతాంగానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా పుష్కలంగా సాగునీరు అందుతోందని చెప్పారు. విజయ దీపికలను తిరిగి అందించేందుకు చర్యలు చేపట్టిన జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మకు మంత్రి కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీలు విటపు బాలసుబ్రహ్మణ్యం, బల్లి కల్యాణ్ చక్రవర్తి, వాకాటి నారాయణ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, ఎన్‌డిడిసి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ, డిఎంహెచ్ఒ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.


దీపికలను అందజేస్తున్న దృశ్యం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాలాజీ నగర్ లోని గీతామయి వద్ధుల ఆశ్రమంలో వద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దలైనా వారి కోరికలు మాత్రం చాలా చిన్నవిగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు, సంగీత నాట్య గురువు లయన్ డాక్టర్ ఎస్.పి.భారతి పేర్కొన్నారు. కార్యక్రంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, తమ్మినేని పాండు, సుదర్శన్ రావు, నంద కష్ణా చారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

అబైడింగ్ హోప్ ట్రస్టు నిర్వాహకులు అబైడింగ్ హోప్ చర్చిలో 20 మంది టిబి వ్యాధిగ్రస్తులకు వెయ్యి రూపాయల విలువ చేసే పోషకాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటప్రసాద్ హాజరయ్యారు.కార్యక్రమంలో విశ్రాంతి ఎస్ఐ ధర్మారావు, డిఎంఅండ్‌హెచ్ఒ సిబ్బంది శ్రీకాంత్ కుమార్, శివకుమార్, విజయ్, ఆస్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ ప్రణీత్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వాహణకు తమ వంతు సహకారం అందించిన ఎస్‌వి ప్రజావైద్యశాల వైద్యులు, వైసిపి నాయకులు డాక్టర్ జె.ప్రణీత్‌ను క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాఠశాల పీడి తిరుపతయ్య ఆధ్వర్యంలో పలువురు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రణీత్‌ను శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో క్రీడాభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. డాక్టర్ కుమార్, ఉపాధ్యాయులు పుల్లయ్య, తెలుగు ఉపాధ్యాయులు ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసులు, రహీం, హరి పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం

ప్రజాశక్తి-కొండాపురం : జన్మస్థానం నుండి దేవస్థానం వరకు టిడిపి నాయకుడు గద్దె రామకృష్ణ చేపట్టిన పాదయాత్ర రెండవ రోజు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుండి కొండాపురంలో ప్రారంభమైన పాదయాత్ర మధ్యాహ్నం 12 గంటలకు లింగసముద్రం మండలానికి చేరింది పాదయాత్రలో పాల్గొన్న యువ నాయకుడికి రేనామాలనేనాంపేట ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గద్దె రామకృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ చేస్తున్న యువగలం పాదయాత్రకు మద్దతుగా ఈ పాదయాత్ర చేపట్టాలని ఇందులో భాగంగా తమకు అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా ఆహ్వానించాలన్నారు. ఈ పాదయాత్ర ముఖ్యాంశం వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజలకు వివరిస్తూ మాలకొండస్వామి దేవస్థానానికి చేరుకునే వరకు పక్క మండలమైన లింగసముద్రం జంపాలవారిపాలెం వెళుతున్న తనకు ఘనంగా స్వాగతం చెప్పి పాదయాత్రకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మందపల్లి మాధవరావు, మందపల్లి భాస్కర్, అసలు భాస్కర్, 40మందికి పైగా యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధుకు జనసేనాని అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో జనసేన నాయకుడు సిద్ధు చేస్తున్న పవనన్న అన్నం బండి అన్నదానం కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని జనసేన అధినేత ప్రసంశించారు. విజయవాడలో గురువారం రాత్రి పవన్ కళ్యాణ్‌ను కావలి నుంచి సిద్ధు కలిశారు. ఈ సందర్భంగా ప్రారంభం రోజు నుంచి నిర్విరామంగా చేపడుతున్న పవనన్న అన్నం బండి 195 రోజుల చిత్రమాలిక పటాన్ని చూపించారు. దీంతో పవన్‌కళ్యాణ్ సిద్ధును అభినందించారు. అనంతరం సిద్ధు చేస్తున్న యువత మేలుకో..! కార్యక్రమం వివరించగా చాలా మంచి కార్యక్రమం అని ఇలాగే కొనసాగించాలని పవన్‌కళ్యాణ్ వారికి సూచించారు. కావలి నియోజకవర్గంలో దళితులపై జరిగిన దాడులు, తేజా అనే యువకుడిపై జరిగిన దాడి వీడియోను చూపించారు. కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి, విద్యార్థి నాయకుడు విజయ్, బాలు, కిషోర్ బాబు పాల్గొన్నారు.

ఆత్మకూరుకు చేరిన సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : హైదరాబాద్ నగరానికి చెందిన ఏదుల ప్రవీణ్ అనే యువకుడు భారతదేశమంతటా సైకిల్ యాత్ర చేపట్టాలని హైదరాబాద్‌లో 17వ తేదీ సైకిల్ యాత్ర బయలుదేరాడు. బయల్దేరి క్రమంలో శ్రీశైలం, దోర్నాల, పామూరు, నందిపాడు, నందవరం గ్రామాల మీదుగా ఆత్మకూరు చేరుకుని ఆత్మకూరు అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో సైకిల్‌కు జాతీయ జెండా తగిలించుకుని వెళ్లే క్రమంలో స్థానిక విలేకర్లు అడగగా డబ్బులు ఉంటేనే జీవితం కాదు సంతోషంతో కూడా బతకవచ్చని తెలియజేశాడు. సుమారు 8 నెలలపాటు పర్యటించి ఈ విధంగా దేశాన్ని చుట్టేస్తానని ప్రవీణ్ తెలిపారు. ప్రస్తుతం నెల్లూరు నుండి చెన్నై రాష్ట్రానికి వెళ్తున్నాను అక్కడనుండి మిగతా రాష్ట్రాలకు వెళ్తాను తెలిపారు. తప్పక భవిష్యత్తులో దేశమంతటా ఎలా ప్రయాణం చేయవచ్చనేది ప్రజలకు తెలియజేస్తానని తెలిపారు.

ఎంపిడిఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల ప్రజలకు అందుబాటులో ఉండి విశిష్ట సేవలు అందించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు చేతులమీదుగా ఎంపిడిఒగా నాగమణి, కంపసముద్రం డిజిటల్ అసిస్టెంట్ మహమ్మద్ గౌస్‌లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. వీరిని శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ ఉమాదేవి రెడ్డి ఘనంగా సన్మానించారు.

తెగుళ్ల నివారణపై అప్రమత్తం

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరి పంటలపై సోకే తెగుళ్ల నివారణపై అప్రమత్తంగా ఉండాలని ఎఒ కిరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జడదేవి గ్రామంలో వరి పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలో అగ్గి తెగులు ఎక్కువగా ఉందని దీని వల్ల వరిలో కొంకు ఏర్పడి పంట నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అనంతరం తూర్పు బోయమడుగుల రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎకెజి సాజిదా పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులపై సమీక్ష

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సురేష్‌బాబు ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే పనులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల నిర్వహణలో ఎట్టి పరిస్థితులలో కొలతలకు సంబంధించి తేడా ఉండరాదని వివరించారు. ఫీల్డ్ లెవల్ సిబ్బంది రికవరీలు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేబర్ టార్గెట్ ప్రకారం పని కల్పించి పని దినాలు పెంపొందించుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపిడిఒ శ్రీదేవి, ఎపిఒ శ్రీనివాసులు, టిఎలు సిఒ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్కూటర్ అపహరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు కేంద్రంగా దొంగలు రెచ్చిపోతున్నారు. ఓ పక్క పోలీసులు తమ పని తను చేస్తూ ఉండగా దొంగలు కూడా అంతే ధీటుగా తమ పని చేసుకుంటూ పోతున్నారు. జనసంచారం ఎక్కువగా ఉండే బివిఆర్ సెంటర్ హాస్పిటల్ ముందు తాజాగా స్కూటర్‌ను ఎత్తుకెళ్ళారు. హాస్పిటల్ ముందు వాహనాన్ని నిలిపి హాస్పిటల్‌లోకి వెళ్లి తిరిగి వచ్చేలోగా స్కూటర్ కొట్టేశారు. పట్టణంలోని ఓ వైద్యశాలలో పనిచేస్తున్న వాహబ్ అనే వ్యక్తికి చెందిన హోండా స్కూటర్‌ను సుందర్ రామిరెడ్డి (బివిఆర్) హాస్పిటల్ ముందు నిలిపి హాస్పిటల్‌లోకి వెళ్లి వచ్చేలోపు దొంగలు స్కూటర్‌ను ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. ఎక్కడైనా ఈ స్కూటర్ గుర్తించిన వారు ఈ నెంబర్‌కు 9951145412 సమాచారం అందించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాశక్తి-కొండాపురం : ఉడవలూరు పంచాయతీలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను 11 గంటల 30 నిమిషాలకు కొండాపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా ఎస్ఐ ఖాజావలి తెలిపిన వివరాల మేరకు బ్రిక్స్ నిర్వాహకుడు పబ్బరాజు కమలాకర్‌కు చెందిన ట్రాక్టర్ గడువు తీరిన స్లిప్పులతో ఇసుక రవాణా చేస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రవాణా రంగం కార్మికులపై చిన్నచూపు..

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆటోకార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ విమర్శ



ప్రజాశక్తి-ఇందుకూరుపేట
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులను చిన్నచూపు చూస్తున్నాయని, వీరి సంక్షేమానికి ఎటువంటి చర్యలను చేపట్టడం లేదని ఆటో కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ విమర్శించారు. శుక్రవారం జగదేవిపేట కళ్యాణ మండపంలో ఇందుకూరుపేట, టిపి గూడూరు ఆటో కార్మికులతో జరిగిన విస్తృత సమావేశంలో ముజఫర్‌అహ్మద్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రవాణా రంగ కార్మికులు 20 లక్షల మంది పైగా ఉన్నారని పన్నుల రూపంలో వీరి వద్ద నుంచి కోట్ల రూపాయలు ప్రభుత్వం వసూలు చేస్తున్న వీరి సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన చట్టం పేరుతో రవాణా కార్మికులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఈ చట్టం వల్ల కార్మికులు జైలుపాలయ్యే అవకాశం ఉందని, తక్షణం ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల రేట్లు ఒకపక్క... ఆర్‌టిఒ పోలీసు అధికారుల చలానాలు మరొక పక్క... రవాణా రంగ కార్మికుల బతుకులు ఛిద్రమవుతున్నాయన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని దీనికి సమగ్రమైన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి వి వి ప్రసాద్, అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పథకం పేరుతో ఆటో యజమానులకు మాత్రమే డబ్బులు ఇస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతిఒక్క కార్మికుడికి వాహన మిత్ర పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వాహన మిత్ర పథకం పేరుతో రూ.10వేలను ఆటో కార్మికులకు ఇచ్చి పన్నుల రూపంలో ఒక్కొక్క ఆటో కార్మికుల నుంచి రూ.50 వేలను పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. దీనిపై రాబోవు కాలంలో ఆటో కార్మికులందరూ ఐక్యమై పోరాటం నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజా మాట్లాడుతూ నూతన మోటార్ వాహన చట్టం వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి ఆటో కార్మికులందరూ జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతిఘటించి ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మురళి, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, ఆటో యూనియన్ జిల్లా నాయకులు మురళి, వెంగయ్య, రాధయ్య మండల నాయకులు చాన్‌బాషా, మనోహర్, టిపి గూడూరు మండలం నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురాం, సహాయ కార్యదర్శి గోపి ఉపాధ్యక్షులు వెంకట శేషయ్య ట్రెజరర్ శివ, గంగపట్నం ఆటో స్టాండ్, మైపాడు స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు, వెంకయ్య, ప్రసాద్, శాంతన్ కుమార్, మస్తానయ్య బాబు, ప్రభుదాసు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎంఇఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి
ఎంపిపిఎస్ ఉర్దూ గర్ల్స్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి తరగతి వారీగా విద్యార్థుల యొక్క గణిత సామర్థ్యాలను నల్లబల్లపై పరిశీలిస్తూ బోధించారు. అన్ని తరగతుల విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలలో నైపుణ్యం సాధించే విధంగా పరిసరాలను పరిచయం చేస్తూ బోధన తప్పనిసరిగా ఉండాలని వర్క్ బుక్‌లను పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు తగు బాధ్యతగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో పూర్తి చేయించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ మధ్యాహ్న భోజన రిజిస్టర్లను అలాగే ఆయాల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. సొంత పిల్లలకు ఎంత రుచి, శుచి కరంగా తయారు చేస్తామో అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని ప్రతిరోజు మెనూ ప్రకారం నిర్వహకులు ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి రిజిస్టరు అప్డేట్‌గా ఉండాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మిడ్డేమీల్స్ కార్మికులు పాల్గొన్నారు.



'కాటంరెడ్డి'కి అడుగడుగునా జననీరాజనాలు

ప్రజాశక్తి-అల్లూరు
అల్లూరు నియోజక వర్గ మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం 'శంఖారావం' పేరిట పడమర గోగుల పల్లి, తూర్పు గోగులపల్లి దళితవాడల్లో 2వ రోజు ఎన్నికల ప్రచారం చేపట్టగా అడుగడుగునా ఆయనకు గ్రామస్తులు జననీరాజనాలు పలికారు. మహిళలు హారతులు, గుమ్మడి కాయలతో దిష్టి తీసి భాజాభజంత్రీల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలతో పలు దేవతలకు ప్రత్యేక పూజలు చేపట్టగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ అభివృద్ధికి ఎంతో సహకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని స్థానికులు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో అందరి ఆశీస్సులు ఉండాలని గ్రామస్తులను కోరారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డితో మాట్లాడి రాష్ట్రవ్యాప్తంగా ఉప్పు రైతులకు ఎంతో మేలు చేశానని గుర్తు చేశారు. ఒక యూనిట్ ధర 4 రూపాయల 16 పైసలు ఉండగా వారి బాధలను అర్థం చేసుకొని 1 రూపాయి 6 పైసలకి యూనిట్ ధరను తీసుకువచ్చానని ప్రజలకు వివరించారు. కష్టం వచ్చినా.. నష్టమొచ్చినా.. ప్రజలతోనే ఉంటానని తెలియబరిచారు. ఎంతోమంది తనపై నమ్మకంతో గతంలో పోటీ చేసిన ఎన్నికలకు సహకరించి 84 వేల ఓట్లు వేశారని వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని తెలియజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలిగినా తాను ఉన్నానని తెలిపారు. గోసల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కావలిలో కొంతమంది నేతలు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు నటించి ట్రైన్ ఎక్కగానే వెంటనే సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మొఖం చాటు వేస్తారంటూ ఎద్దేవా చేశారు. తమ నాయకుడు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూస్తారంటూ హర్షం వ్యక్తం చేశారు. వైద్య పరంగా ఎంతోమందిని చెన్నయ్‌కు పంపి వైద్యం చేసి పంపించిన సంఘటనలు కోకొల్లుగా ఉన్నాయని గుర్తు చేశారు. ఒకవేళ అత్యవసర సమయంలో మార్గం మధ్యలో ఉన్నప్పటికీ అనేకమార్లు ఫోన్ చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచి వైద్యం చేయించి పంపేవారన్నారు. కొంతమంది నేతల ఇంటికి వెళితే నో ఎంట్రీ అని గేటు బయటే కలవనీయకుండా చేస్తారన్నారు. కానీ తమ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి తలుపులు ఎప్పుడు తెరుచుకుని ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణంరాజు, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, సాదేపల్లి దేవయ్య తదితరులున్నారు.

తిరుమలాపురం సచివాలయానికి తాళం

ప్రజాశక్తి-ఉదయగిరి : అద్దె చెల్లించలేదని తిరుమలాపురం సచివాలయానికి తాళం వేయడంతో ప్రజలు ఆందోళన చెందారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీలోని గుడినరవ గ్రామ సచివాలయానికి గత కొద్ది నెలలుగా అద్దె చెల్లించలేదని ఇంటి యజమాని తాళం వేశారు. దానితో గ్రామ ప్రజలు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్, ఎంపిడిఒ ఇంటి యజమానితో మాట్లాడే ప్రయత్నం చేసి సచివాలయాన్ని యథావిధిగా ప్రారంభించారు. రూ.22 వేలు అద్దె బకాయిలు చెల్లిస్తే ఇంటి తాళం తీస్తానని యజమాని తెలిపి తాళాలు వేయడం జరిగిందని సచివాలయం భవన నిర్మాణ పనులు పూర్తయ్యి ఉంటే ఇలాంటి ఇబ్బందులు జరిగేవి కావని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సచివాలయ భవన నిర్మాణం పనులు పూర్తి చేసి నిధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలన్న గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్‌టిసి రోడ్డు భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి
రోడ్డు ప్రమాద బాధితులకు మొదటి గంటలోనే వైద్యం అందించగలిగితే వారి ప్రాణాలను కాపాడడం సాధ్యపడుతుందని కావలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుందరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి గ్యారేజీలో రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుందరరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం లేదా మానవ తప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాలలో గంటకు 16 మంది మరణిస్తున్నారని, వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ఈ మరణాలను నివారించవచ్చని పేర్కొన్నారు. మంచి ప్రదాత చట్టం (గుడ్ సమరిటన్ లా) ప్రకారం రోడ్డు ప్రమాద బాధితులకు సేవలందించే వారికి తగు ప్రోత్సాహం లభిస్తుందని, వారు ఎలాంటి విచారణలకు హాజరుకానవసరం లేదని ఆయన వివరించారు. ప్రజలు ఈ చట్టంపై అవగాహన



పెంచుకుని, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ మరణాలను నివారించాలన్నారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వారమంతా డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాలు, వైద్య పరీక్షలు, కుటుంబ కౌన్సిలింగ్, ప్రథమ చికిత్స రక్తదాన శిబిరం, ఉత్తమ డ్రైవర్లకు సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, గ్యారేజ్ ఇన్‌చార్జి ఖాజామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

శానిటైజేషన్ పనులు అధ్వానం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కావలి
ఏ మున్సిపాలిటీలో లేని విధంగా కావలి మున్సిపాలిటీలో శానిటైజేషన్ అధ్వానంగా ఉందని, ప్రజాసమస్యలపై అశ్రద్ధగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకుంటానని కావలి ఆర్‌డిఒ కావలి మున్సిపాలిటి ప్రత్యేకాధికారి వి.కె.శీనానాయక్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కావలి మున్సిపల్ కార్యాలయంలో డి.ఇ.శ్రీనివాసరావు, టిపిఎస్ బాబూరావు, 4డివిజన్ల శానిటరి ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలి టీలో శానిటైజేషన్‌పై నెగటివ్ వార్తలు వస్తున్నా యని, తగిన శ్రద్ధ తీసుకోవాలని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తనను కోరారని,


మాట్లాడుతున్న ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్

స్పెషల్ గ్రేడు మున్సిపాలిటీ కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. అందుకు అనుగుణంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. కావలి మున్సి పాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీకి ప్రతిపాద నలు పంపేందుకు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే, సహించేది లేదన్నారు. శానిటైజేషన్, పందుల బెడద, వీధిలైట్లు, తదితర సమస్యలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అందుకు సంబంధించి తనకు ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇకపై ప్రజా సమస్యలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా, అందుకు బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లోకేష్ తీరు మార్చుకోవాలి : నల్లపరెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు
నారా లోకేష్ పాదయాత్రలో తెలుగుదేశం వారే అరాచకాలు సృష్టించి వైసిపి వారిపై మోపే ప్రయత్నం చేసేటువంటి ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని యల్లాయపాలెంలో గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పప్పుగా పేరు తెచ్చుకున్న లోకేష్ పాదయాత్ర చేయలేడన్న విషయం తెలిసిందేనని, మాతృభాష తెలుగు పదాలను సక్రమంగా మాట్లాడలేని లోకేష్ బహిరంగ సభలో ఏం మాట్లాడుతారోనని ఎద్దేవా చేశారు. ఈ విషయం చంద్రబాబుతో సహా అందరికీ తెలుసన్నారు. పాదయాత్ర చేయలేక ముగించుకున్నారన్న అపవాదు వస్తుందని అధికార పార్టీ వారు అడ్డుకుంటున్నారని పాదయాత్ర ముగించమని చెప్పి ప్రయత్నం చేస్తారని, అందులో భాగంగానే లోకేష్ రెచ్చగొట్టే మాటలు మాట్లాడతారన్నారన్నారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు ఇసనాక సునీల్ రెడ్డి, మాబాషా, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఎంఇఒ వసంతకుమారి, ఎఒ సిహెచ్‌ఎస్ లక్ష్మి, ఎపిఎం రుక్మిణీ, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు సత్కారం

ప్రజాశక్తి-కావలి
రిపబ్లిక్ డే సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రాలను పొందిన కావలి రెవెన్యూ డివిజన్ అధికారి వికె శీనానాయక్, తహశీల్దార్ కె మాధవరెడ్డిలను శుక్రవారం దళిత ప్రజా సంఘాల నేతలు శుక్రవారం కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల నేత దాసరి బాలకృష్ణ మాట్లాడుతూ ఆర్‌డిఒ, తహశీల్దార్‌లు విధినిర్వహణలో అత్యంత ప్రతిభ కనపరచడంతో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన పేద, దళిత సమస్యలకు వెంటనే పరిష్కారం చూపేవారన్నారు. అంతేకాక స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందించేవారని తెలిపారు. వారు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌విడి ఎస్ వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ రవిప్రకాష్, కెన్ బాలు, అంబేద్కర్ యువజన సంఘాల సమాఖ్య నేతలు వివి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి
విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డిని సన్మానించిన శకునాలపల్లి సర్పంచ్ సన్మానించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అవార్డు గ్రహీత తహశీల్దారు శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు చేతుల మీదుగా తహశీల్దార్ అవార్డు, ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైసిపి కల్లూరి కృష్ణారెడ్డి, ఇత్తడి రమణయ్య, విఆర్ఎ సంఘ నాయకులు అరబ్ పాల్గొన్నారు.

జమున మరణం తీరని లోటు

ప్రజాశక్తి-కావలి
సీనియర్ విలక్షణ నటి, జమున (86) శుక్రవారం తెల్లవారు జామున వార్ధక్యం, అనారోగ్యాల కారణాన చనిపోవడం తెలుగు చలనచిత్ర రంగానికి భర్తీ చేయలేని లోటని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద పేర్కొన్నారు. పౌరాణిక, సాంఘిక, జానపద చిత్రాల్లో జమున నటించి తమప్రతిభను చాటారు. మహా నటి, సావిత్రికి అనుయాయు రాలిగా తెలుగు ప్రేక్షకులను అలరించిన జమున, రాజకీయాల్లో కూడా రాణించార న్నారు. జమునకు కావలి ఉమెన్ ఫోర్స్ ఘన నివాళులర్పిస్తూ, ఆమె కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు రిపబ్లిక్ డే అవార్డులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ద్వారా అవార్డు అందుకున్నారు. హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఖాజా షరీఫ్, 9వ తరగతి చదివే యోహాన్ సంజీవ్‌లకు జంతువుల పరిరక్షణపై జరిగిన వ్యాసరచన పోటీలకు గాను అవార్డు లభించగా బాలిక దినోత్సవం నాడు పాఠశాలలో బాలికల దినోత్సవం సంబంధించి 9వ తరగతి చదివే మేఘన అనే బాలిక ఇంగ్లీషులో ప్రసంగించినందుకు ఆ వీడియో జిల్లా అధికారుల దృష్టికి వెళ్లి ఈ బాలికకు కూడా అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతంలోని తమ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులకు రిపబ్లిక్ డే నాడు అవార్డు లభించడం నిజంగా గర్వకారణంగా ఉందని హై స్కూల్ హెడ్మాస్టర్ తోట శ్రీనివాసులు హర్షం వ్యక్తపరిచారు. విద్యార్థులకు పాఠశాల నుండి ప్రోత్సహకాన్ని అందిస్తామని తెలిపారు.

'చేదోడు'కు గడువు పెంచాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న చేదోడు పథకం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు రెండురోజులు మాత్రమే కాలపరిమితిని పెట్టడం సరైంది కాదని, గడువును 10రోజులకు పెంచాలని శుక్రవారం ఎపి రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రకటన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి.రేకుల గుంట అంకయ్య ప్రకటన విడుదల చేశారు. జగనన్న చేదోడు ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమయం ఇవ్వకుండా ఉన్న ఫలంగా ప్రకటించి 26వతేదీన లబ్ధిదారులను గుర్తించాలని సమయం తక్కువగా ఉందని, ఈనెల 30వ తేదీన లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసే కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం చాలా దుర్మార్గమన్నారు. మరొక్కసారి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు.

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే పాదయాత్ర

ప్రజాశక్తి-అల్లూరు
రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు పాదయాత్ర చేస్తున్నారని మండల నాయకులు బీద గిరిధర్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక పోలేరమ్మ ఆలయం వద్ద యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలిపి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పాత బస్టాండ్ వద్ద ఉన్న వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. బుల్లా కృష్ణారెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అర గల రమణయ్య, షేక్.నజీర్ బాషా, అంబటి రాజేంద్ర, కావలి జగన్‌మోహన్‌రావు తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలని శుక్రవారం యువకులు ముప్పాళ్ల వెంకట్‌చౌదరి, గంగినేని ప్రసాద్ ఆధ్వర్యంలో రామాలయంలో పూజలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 101టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు టిడిపి మహిళా సంఘం నాయకురాలు కొర్రపాటి మంజుల పాల్గొని మాట్లాడారు.టిడిపి నాయకులు మద్దిపాటి శ్రీనివాసులునాయుడు, పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్ర జయప్రదంగా జరగాలని మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విశ్వనాథరావుపేటలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి ఎల్.మాధవరావు, ఎం.రంగయ్య, మస్తాన్ నాయుడు, కే మోహన్ రావు, ధన్యాసి శ్రీధర్, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, కత్తుల నరసింహ రావు, రాజేష్, ఎం భాస్కర్, క్రాంతి, రవి, మనోహర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని శుక్రవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ, వారి దర్గాలో పూలషేరాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి అల్లంపాటి వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ ఖాజమీయ్యా, కంచర్ల శ్రీధర్ నాయుడు, వాకిచర్ల వీర ప్రతాప్, పొనుగోడు సర్పంచ్ పద్మయ్య,బిసి సాధికారిక తొగట కన్వీనర్ నారే వెంకట్రావు, కైపు వెంకట్రామిరెడ్డి, షేక్ యస్దాని, షేక్ నజీర్ అహ్మద్, నారే శ్రీహరి, పటాన్ బషీర్, కొణిజేటి శ్రీనివాసులు, మొగల్ గౌస్‌బాషా, మొగల్ నిసార్, పామూరు శేఖరయ్య, పఠాన్ ఇంతియాజ్, షేక్ సద్దాంహుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ, కందుకూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో, ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు శుక్రవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వరరావుతో పాటు రాష్ట్రకమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు : నారా లోకేష్ బాబు యువగళం ప్రారంభం సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి రాజేష్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక అంకమ్మ గుడి వద్ద 400 టెంకాయలు కొట్టి పూజా కార్యక్రమం చేపట్టారు. ఆవుల నరసింహారావు, పొడపాటి శ్రీనివాసరావు, బత్తిన వెంకటేశ్వర్లు, గనిపినేని నరసింహారావు, గోరంట్ల బ్రహ్మనాయుడు, కొత్తగొర్ల వసంత, గంగవరపు పద్మ, జియావుద్దీన్, కరీముల్లా రాయి పద్మ, చల్లా కష్ణవేణి, గుండవరపు లక్ష్మీ, బత్తిన ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు : యువగళం పేరుతో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కుప్పం నుంచి ప్రారంభమైంది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు మొదటిరోజు పాదయాత్రలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు దివి శివరాం దంపతులు, ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : స్థానిక కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం వద్ద ఉలవపాడుకు చెందిన టిడిపి మహిళా కార్యకర్తల ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలని ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సన్నిబోయిన ప్రభావతి, బీసీ మహిళా నాయకులు బెల్లంకొండ సుబ్బరత్నమ్మ, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటాచలం : నారా లోకేష్ చేపట్టిన యువగళం చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ వెంకటాచలంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. మండల ప్రధానకార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు, ఉప్పలపాటి ధనుంజయ నాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కందిమళ్ల సతీష్ నాయుడు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదలకూరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్ర దిగ్విజయం కావాలని నాయకులు కోరుకున్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనివాస లేఔట్ లో గల శ్రీ గోదా సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో కోడూరు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సందీప్, బక్కయ్యనాయుడు,పులిపాటి వెంకటరత్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.